ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 35 | పేజీలు: 6 | వెల: రూ.3/- | మంగళవారం 19 మే 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## కేరళ సీఎంగా వీడీ సతీశన్
# ప్రమాణ స్వీకారం
## ఖర్గే, రాహుల్, రేవంత్ హాజరు

**కేరళలో కొలువుదీరిన యూడీఎఫ్ ప్రభుత్వం- ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం- 20మంది మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించిన గవర్నర్**



**తిరువనంతపురం, మే 18 (ప్రభాత ఉదయం)**

కేరళలో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ ప్రభుత్వం కొలువుదీరింది. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో కేరళ 13వ సీఎంగా వీడీ సతీశన్ సోమవారం ప్రమాణం స్వీకారం చేశారు. ఆయనతో గవర్నర్ ఆర్లేకర్ ప్రమాణం చేయించారు. అయితే సతీశన్ ప్రమాణ స్వీకారోత్సవానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ, కాంగ్రెస్ సీనియర్ నేతలు హాజరయ్యారు. కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా వచ్చారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ హాజరయ్యారు.

20 మంది మంత్రులు ప్రమాణం

సతీశన్‌తో పాటు 20 మంది ఎమ్మెల్యేలను గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ మంత్రులుగా ప్రమాణం చేయించారు. వారిలో 14 మంది తొలిసారిగా మంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. ఆదివారం యూడీఎఫ్ కూటమి పార్టీలతో చర్చల అనంతరం 20 మందికి మంత్రి పదవులను ఖరారు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు రమేశ్ చెన్నితాల, కే మురళీధరన్, ఏపీ అనిల్ కుమార్, సన్నీ జోసెఫ్‌తో పాటు ఐయూఎంఎల్‌కు చెందిన పీకే కున్హాల్ కుట్టి, ఎన్ శంషుద్దీన్, కట్టిఎం షాజీ, పీకట్ట బషీర్, ..మిగతా 2లో



# కప్పం కట్టాల్సిందే....

**కొంగు చాటు నేతల బెదిరింపులు..**

**బెంగపడుతున్న పారిశ్రామిక వేత్తలు**

**గడ్డపోతారం మున్సిపల్ పరిధిలో కంకర క్రషర్లు, రసాయన పరిశ్రమల నిర్వహకుల బెంబేలు**

**దాదాగిరి పై సమాచార సేకరణలో నిఘా వర్గాలు**

**పటాన్ చెరు, మే 18 (ప్రభాత ఉదయం)**

మేము కౌన్సిలర్ గా ఈమధ్యనే గెలిచాం.. మీకు మా మద్దతు చాలా అవసరం కాబట్టి మీరు మాకు కప్పం కట్టాల్సిందే... అంటూ ఇటీవల గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని పారిశ్రామిక వాడలో బెదిరింపులు ఎక్కువైపోయాయి. ఇటీవల గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిలర్లు, కొందరు కొంగు చాటు నేతలు బెదిరింపుల దందాకు తెరలేపారు. గడ్డపోతారం పారిశ్రామిక వాడలో రసాయన,ఫార్మా పరిశ్రమలు ఎక్కువగా ..మిగతా 2లో

## ట్రంప్, నెతన్యాహులను చంపితే
# రూ.559 కోట్ల బహుమతి

**ఇరాన్ పార్లమెంట్‌లో సంచలన బిల్లు!**

**సుప్రీం లీడర్ అలీ ఖమేనీ హత్యకు ప్రతీకారం**

**అమెరికా సెంట్రల్ కమాండ్ చీఫ్‌నూ టార్గెట్ చేసిన ఇరాన్**

**కాల్పుల విరమణ ఒప్పందానికి విఘాతం కలిగే అవకాశం**



2లో..

# ‘మాజీ’ల హవా.. వార్డుల్లో ‘షాడో’ కార్పొరేటర్ల రాజ్యం!
## పదవి పోయినా పవర్ తగ్గని వైనం.. శివారు ప్రాంతంలో ప్రజాస్వామ్యం అపహాస్యం!

**శేరిలింగంపల్లి : మే 18, (ప్రభాత ఉదయం)**

స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసి, వారి పదవీ కాలం అధికారికంగా ముగిసిపోయినా. నగరంలోని పలు డివిజన్లలో కొందరు మాజీ కార్పొరేటర్ల హవా మాత్రం అస్సలు తగ్గడం లేదు. “మాజీ” అనే బోర్డు తగిలించుకున్నప్పటికీ తామే ఇప్పటికీ ఆయా డివిజన్లకు ‘సర్వాధికారులము’ అన్నట్లుగా చలామణి అవుతున్నారు. మున్సిపల్ చట్టాల ప్రకారం పదవీ కాలం ముగిసిన తర్వాత వార్డు కార్యాలయాలతో కానీ ప్రభుత్వ సమీక్షా సమావేశాలతో కానీ వీరికి ఎలాంటి సంబంధం ఉండకూడదు. కానీ గ్రౌండ్ లెవెల్ రియాలిటీ మాత్రం ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. సీఎంసీ పరిధిలోని పలు వార్డుల్లో మాజీ కార్పొరేటర్లు ఇంకా తామే ‘బాస్’ అన్నట్లుగా వ్యవహరిస్తూ స్థానిక ప్రజలను అధికారులను ముప్పుతిప్పలు పెడుతున్నారు.

**ఆఫీసులు ఖాళీ చేయరు.. కుర్చీలు వదలరు!**

సాధారణంగా పదవీ కాలం ముగియగానే సదరు ప్రజాప్రతినిధులు తమ లగేజ్ సర్దుకుని వార్డు కార్యాలయాల నుంచి ఖాళీ చేయాలి. కానీ ఇక్కడ మన ‘మాజీ’ల తీరు వేరు. నేటికీ కొందరు మాజీ కార్పొరేటర్లు యధేచ్ఛగా వార్డు కార్యాలయాల్లోనే తిష్ట వేస్తున్నారు. ఇక్కడి నుంచే తమ పైరవీలు, రియల్ ఎస్టేట్ వ్యాపార కార్యకలాపాలు నడిపిస్తున్నారు. తమ పాత కుర్చీల్లోనే కూర్చుని సెటిల్‌మెంట్లు నడిపిస్తున్నారు.

వారితో పాటలు అనుచరులు వార్డు కార్యాలయంలో తిష్ట వేయడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. వార్డు లోని శానిటేషన్, వాటర్ సప్లై, స్ట్రీట్ లైట్స్ వంటి చిన్న చిన్న సమస్యల నుంచి పెద్ద పెద్ద పనుల వరకు మున్సిపల్ సిబ్బందిని పిలిపించి ఆర్డర్లు జారీ చేస్తున్నారు. ప్రజల విస్మయం.. అధికారుల వివశత్వం! ఆఫీసుకు వచ్చే సామాన్య ప్రజలు “ఈయన పదవి ఎప్పుడో అయిపోయింది కదా, ఇంకా ఈయనేమిటి ఇక్కడ కూర్చుని పెత్తనం చెలాయిస్తున్నాడు?” అని ముక్కున వేలేసుకుంటున్నారు. అధికారుల సైతం వీరిని ఏమీ అనలేక, లోపల తిట్టుకుంటూ పైకి మాత్రం “జీ హుజూర్” అనాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**ప్రభుత్వ సమీక్షలు, ప్రారంభోత్సవాల్లో ‘మాజీ’ల హల్చల్!**

ఇది మరింత విడ్డూరం. ప్రభుత్వ నిధులతో జరిగే అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనల్లో ప్రోటోకాల్ ప్రకారం ప్రస్తుత ఎమ్మెల్యేలు లేదా ప్రభుత్వ ఉన్నతాధికారులు ఉండాలి. కానీ ఎక్కడ ఏ చిన్న కార్యక్రమం జరిగినా ఏ డివిజన్ లెవెల్ రివ్యూ మీటింగ్ జరిగినా ఎమ్మెల్యే తోపాటు ఈ మాజీ కార్పొరేటర్లు అక్కడ



ప్రత్యక్షమవుతున్నారు.

మున్సిపల్ అధికారులు నిర్వహించే అంతర్గత సమీక్షా సమావేశాలలో వీరు ముందు వరుసలో కూర్చుని సలహాలు, సూచనలు ఇస్తుండటం గమనార్హం. చట్టబద్ధమైన పదవి లేని వీరు అధికారిక సమావేశాలలో ఎలా పాల్గొంటారు? అధికారులపై ఎలా సమీక్షలు నిర్వహిస్తారనే కనీస జ్ఞానం లేకుండా ప్రోటోకాల్‌ను తుంగలో తొక్కుతున్నారు.

**అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్.. కబ్జాల్లో వీరిదే పైచేయి!**

వీరి అసలు వ్యాపారం, పైరవీల వెనుక ఉన్న అసలు రహస్యం భూముల చుట్టూనే తిరుగుతోంది. నగర శివార్లలో, ప్రైమ్ ఏరియాల్లో ఉన్న ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములు, పార్కు స్థలాలను టార్గెట్ చేయడంలో ఈ మాజీ కార్పొరేటర్లు దిట్టలని స్థానికులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.

వర్షం వస్తే మునిగిపోయే నాలాలను సైతం వదలకుండా ఆక్రమించి, అక్రమ కట్టడాలకు వెనుక ఉండి నడిపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు తనిఖీలకు వస్తే, ఈ మాజీల నుంచే ఫోన్లు వెళ్తుంటాయి. లీగల్ బిల్డింగ్ అయినా, ఇల్లీగల్ బిల్డింగ్ అయినా సరే.. సదరు మాజీ కార్పొరేటర్ల అనుచరులకు ‘మామూళ్లు’ సమర్పించుకోవాల్సిందేనని భవన నిర్మాణదారులు వాపోతున్నారు.

**బీఆర్ఎస్ కి రాజీనామా లేదు.. కాంగ్రెస్ లో చలామణి!**

ఈ మాజీ కార్పొరేటర్ల రాజకీయ చతురత (లేదా అవకాశవాదం) చూస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే. గత ఎన్నికల్లో వీరంతా బీఆర్ఎస్ పార్టీ తరపున కారు గుర్తుపై గెలిచారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారగానే తమ ఆస్తులను, అక్రమాలను కాపాడుకోవడానికి, పైరవీలు సాగించడానికి రంగులు మార్చారు. టెక్నికల్‌గా చూస్తే వీరు బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి అధికారిక రాజీనామా సమర్పించలేదు. కానీ ప్రాక్టికల్‌గా చూస్తే ప్రస్తుతం కాంగ్రెస్ కండువాలు కప్పుకుని, తామే ‘ఒరిజినల్’ కాంగ్రెస్ నాయకులమంటూ చలామణి అవుతున్నారు.

అధికారంలో ఉంటేనే తమ అక్రమ నిర్మాణాలకు, భూ కబ్జాలకు అండ దొరుకుతుందనే ఏకైక స్వార్థంతోనే వీరు ఈ విధమైన రాజకీయ పిరాయింపులకు పాల్పడ్డారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఎమ్మెల్యేల అండ.. ఓటు బ్యాంకు రాజకీయాలు!**

ఈ మొత్తం ఎపిసోడ్‌లో ప్రస్తుత ఎమ్మెల్యేల పాత్ర కూడా చర్చనీయాంశంగా మారింది. కొందరు ఎమ్మెల్యేలు సైతం ఈ మాజీ కార్పొరేటర్ల ఆగడాలను చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. మాజీ కార్పొరేటర్లకు డివిజన్లలో కొంతమంది అనుచరులు, ఓటు బ్యాంక్ ఉంటుంది. రాబోయే ఎన్నికల్లో లేదా స్థానికంగా పట్టు నిలుపుకోవడానికి ఈ ‘మాజీ’ల బలం ఎమ్మెల్యేలకు అవసరం అవుతోంది.

అందుకే ఎమ్మెల్యేలు తమ అధికారిక పర్యటనలు, ప్రారంభోత్సవాలలో ఈ మాజీ కార్పొరేటర్లను పక్కన పెట్టుకుని తిరుగుతున్నారు. వీరు పక్కన ఉంటే కార్పొరేషన్ స్థాయిలో పనులు వేగంగా అవుతాయని, స్థానికంగా తమ బలం పెరుగుతుందని ఎమ్మెల్యేలు భావిస్తున్నట్లు సమాచారం.



**ప్రజల డిమాండ్.. చర్యలు తీసుకునేదెవరు?**

పదవి లేకపోయినా అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ వార్డు ఆఫీసులను అడ్డాగా మార్చుకున్న ఇలాంటి ‘షాడో’ కార్పొరేటర్ల ఆట కట్టించాలని స్థానిక ప్రజలు, మేధావులు డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు, మున్సిపల్ కమీషనర్ వెంటనే స్పందించి, అధికారిక పనుల్లో మాజీల జోక్యాన్ని అరికట్టాలి. కార్యాలయాల్లో అక్రమంగా తిష్టవేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. లేదంటే ప్రజాస్వామ్యంలో ‘ఓటు’కు, ‘పదవీ కాల పరిమితి’కి అర్థం లేకుండా పోతుందని ప్రజలు వాపోతున్నారు.

# ఉగ్రవాదంపై పోరు
## స్వీడన్ మద్దతుకు మోదీ కృతజ్ఞతలు



**పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత**

**మద్దతిచ్చిన స్వీడన్‌కు ప్రధాని మోదీ కృతజ్ఞతలు**

**ఉగ్రవాదం మానవాళికి పెద్ద ముప్పు అని వ్యాఖ్య**

**గ్రీన్ హైడ్రోజన్, డిఫెన్స్, ఏఐ రంగాల్లో**

**పెట్టుబడులకు స్వీడిష్ కంపెనీలకు ఆహ్వానం**

2లో..

## ట్రంప్, నెతన్యాహులను చంపితే

# రూ.559 కోట్ల బహుమతి

మొదటి పేజీ తరువాయి...

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహులను హత్య చేసిన వారికి 58 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.559 కోట్లు) భారీ బహుమతిని ప్రకటించేందుకు ఇరాన్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ మేరకు అక్కడి పార్లమెంట్‌లో ఒక వివాదాస్పద బిల్లుపై త్వరలోనే ఓటింగ్ జరగనుందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇరాన్ పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ ఇబ్రహీం అజీజీ ఈ బిల్లుకు సంబంధించిన వివరాలను అధికారికంగా ప్రకటించినట్లు పేర్కొన్నాయి.

ఈ ఏడాది ఫిబ్రవరి 28న టెహ్రాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన వైమానిక దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే. ఈ దాడికి ప్రతీకారంగానే ఇరాన్ ఈ సరికొత్త వ్యూహాన్ని తెరపైకి తెచ్చినట్లు తెలుస్తోంది. ఖమేనీ మరణానికి కారణమైన ట్రంప్, నెతన్యాహులతో పాటు అమెరికా సెంట్రల్ కమాండ్ చీఫ్ అడ్మిరల్ బ్రాడ్ కూపర్‌లను కూడా టార్గెట్ చేయాలని ఇరాన్ పార్లమెంట్ భావిస్తున్నట్లు సమాచారం. ఏ వ్యక్తి లేదా సంస్థ అయినా వీరిని చంపితే ఈ భారీ మొత్తాన్ని బహుమతిగా ఇస్తామని బిల్లులో పొందుపరిచారని తెలుస్తోంది.

ఇప్పటికే ఇరాన్‌కు చెందిన కొన్ని సంస్థలు, 'హందాలా' అనే సైబర్ హ్యాకింగ్ గ్రూపులు కూడా ట్రంప్, నెతన్యాహులపై విడివిడిగా 50 మిలియన్ డాలర్ల రివార్డులను ప్రకటించాయి. ఇప్పుడు ఏకంగా ఇరాన్ పార్లమెంటే చట్టబద్ధంగా ఈ నగదు బహుమతి బిల్లును తీసుకురావడం చర్చనీయాంశంగా మారింది. ఇటీవలే ఇరుపక్షాల మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందానికి ఈ పరిణామం విఘాతం కల్పించే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఉగ్రవాదంపై పోరు

**న్యూఢిల్లీ, మే 18 (ప్రభాత ఉదయం)**

స్వీడన్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ, ఉగ్రవాదంపై భారత్ పోరాటాన్ని మరోసారి స్పష్టంగా ప్రకటించారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అనంతరం భారత్‌కు మద్దతు తెలిపిన స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్సన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఉగ్రవాదం మొత్తం మానవాళికే తీవ్రమైన సవాల్ అని పేర్కొన్న మోదీ, టెర్రరిజం, దానికి మద్దతిచ్చే శక్తులపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గోతెన్‌బర్గ్‌లో నిర్వహించిన యూరోపియన్ సీఈఓ రౌండ్ టేబుల్ సమావేశంలో మోదీ మాట్లాడారు. ప్రస్తుత ప్రపంచ ఉద్రిక్త పరిస్థితుల్లో భారత్, స్వీడన్‌లాంటి ప్రజాస్వామ్య దేశాల మధ్య సన్నిహిత సహకారం ఎంతో ముఖ్యమని చెప్పారు. పహల్గామ్‌లో 2025 ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించిన విషయాన్ని గుర్తుచేశారు. అందులో 25 మంది భారతీయులు, ఒకరు నేపాల్ పౌరుడు ఉన్నారని తెలిపారు. ఆ దాడికి ప్రతిగా భారత్ మే 6-7 తేదీల మధ్య 'ఆపరేషన్ సిందూర్' చేపట్టి పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్ర శిబిరాలను లక్ష్యంగా చేసుకుందని గుర్తు చేశారు. డిఫెన్స్ రంగంలో భారత్-స్వీడన్ సంబంధాలు మరింత బలపడుతున్నాయని మోదీ పేర్కొన్నారు. కేవలం కొనుగోలు-అమ్మకాల సంబంధం కాకుండా దీర్ఘకాలిక పారిశ్రామిక భాగస్వామ్యంగా ఈ అనుబంధం మారుతోందన్నారు. స్వీడిష్ కంపెనీలు భారత్‌లో తయారీ యూనిట్లు ఏర్పాటు చేయడం ఇందుకు నిదర్శనమని తెలిపారు. "గత 12 ఏళ్లుగా భారత్ సంస్కరణలు, పనితీరు, మార్పు అనే మంత్రంతో ముందుకు సాగుతోంది. ప్రభుత్వ రాజకీయ సంకల్పంతో రీఫార్మ్ ఎక్స్‌ప్రెస్ పూర్తి వేగంతో దూసుకెళ్తోంది" అని మోదీ అన్నారు. యువ జనాభా, పెరుగుతున్న మధ్యతరగతి, వేగంగా అభివృద్ధి చెందుతున్న మౌలిక వసతులు భారత్‌ను ప్రపంచ పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా మార్చాయని చెప్పారు. డిజైన్ ఫర్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, ఎక్స్‌పోర్ట్ ఫ్రం ఇండియా అనే దృష్టితో భారత్ ముందుకు సాగుతోందన్నారు. తదుపరి టెక్నాలజీ విప్లవాన్ని భారత్‌లోనే సంయుక్తంగా సృష్టించాలని యూరోపియన్ కంపెనీలను కోరారు. గ్రీన్ హైడ్రోజన్ మిషన్, నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్, క్లీన్ ఎనర్జీ, సస్టైనబుల్ మొబిలిటీ వంటి రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంచాలని సూచించారు. భారత్ యువత ప్రపంచ ఆర్థికాభివృద్ధికి ప్రధాన బలం అవుతుందని మోదీ అన్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, టాలెంట్ మొబిలిటీ రంగాల్లో భారత్-యూరప్ భాగస్వామ్యం మరింత పెరగాలని కోరారు. ఇండియా-యూరప్ సీఈఓ రౌండ్‌టేబుల్‌ను ప్రతి ఏడాది నిర్వహించాలని, యూరోపియన్ రౌండ్ టేబుల్ ఫర్ ఇండస్ట్రీలో "ఇండియా డెస్క్" ఏర్పాటు చేయాలని సూచించారు. మరోవైపు, స్వీడన్ పర్యటనలో ఉన్న మోదీపై యూరప్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్తలు, సీఈవోలు ప్రశంసలు కురిపించారు. గత కొన్నేళ్లుగా భారత్‌లో కొనసాగుతున్న ఆర్థిక సంస్కరణల వల్ల దేశం పూర్తిగా మారిపోయిందని వారు అభిప్రాయపడ్డారని విదేశాంగ మంత్రిత్వ శాఖ (వీజూా) తెలిపింది. యూరోపియన్ రౌండ్‌టేబుల్ ఇండస్ట్రీ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన విదేశాంగ శాఖ పశ్చిమ విభాగ కార్యదర్శి సిబి జార్జ్.. ప్రధాని మోదీతో సమావేశమైన సీఈవోలు, సీనియర్ పరిశ్రమ నాయకులు భారత్‌పై విశేష ఆసక్తి చూపినట్లు చెప్పారు. గత కొన్ని సంవత్సరాల్లో దేశంలో జరిగిన మార్పులు తమను ఆకట్టుకున్నాయని వారు పేర్కొన్నట్లు తెలిపారు. భారత్‌లో కొనసాగుతున్న సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయని, పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడిందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడ్డాయని సిబి జార్జ్ వెల్లడించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ ఆర్థిక రంగంలో కీలక శక్తిగా ఎదుగుతోందని పలువురు వ్యాపార దిగ్గజాలు వ్యాఖ్యానించినట్లు చెప్పారు. వోల్వో గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన యూరోపియన్ సీఈఓ రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రధాని మోదీతో పాటు స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్సన్, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా, యూరప్‌కు చెందిన ప్రముఖ పరిశ్రమ నాయకులు, భారతీయ మరియు యూరోపియన్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. స్వీడన్ పర్యటనలో ప్రధాని మోదీకి అక్కడి అత్యున్నత గౌరవం రాయల్ ఆర్డర్ ఆఫ్ పోలార్ స్టార్ కమాండర్ గ్రాండ్ క్రాస్ ప్రదానం చేశారు. విదేశీ ప్రభుత్వాధినేతకు స్వీడన్ అందించే అత్యున్నత పురస్కారం ఇదే. విదేశీ దేశం నుంచి మోదీ అందుకున్న 31వ అంతర్జాతీయ గౌరవంగా ఇది నిలిచింది. ఐదు దేశాల పర్యటనలో భాగంగా ప్రస్తుతం స్వీడన్‌లో ఉన్న ప్రధాని మోదీ, తర్వాత నార్వేకు వెళ్లనున్నారు.

# బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం

### మత ఆధారిత సంక్షేమ పథకాలు రద్దు

### ఇమామ్‌లు, పూజరులకు గౌరవ వేతనం రద్దు

### అన్నపూర్ణ పథకం కింద అర్హులైన మహిళలకు 3వేల సాయం

**న్యూఢిల్లీ, మే 18 (ప్రభాత ఉదయం)**

సువేందు అధికారి నేతృత్వంలోని వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మత ఆధారిత సంక్షేమ పథకాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. సోమవారం సీఎం సువేందు అధికారి అధ్యక్షతన బెంగాల్ కేబినెట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో మత ఆధారిత సంక్షేమ పథకాలను నిలిపివేయాలని మంత్రి మండలి నిర్ణయించింది. 2026, జూన్ నుంచి ఈ పథకాలు నిలిపివేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. సంక్షేమ కార్యక్రమాలకు మతం రంగు పులమకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని గత టీఎంసీ సర్కార్ ఇమామ్‌లు, ముఅజ్జిన్‌లు, ఆలయ పూజారులకు నెలవారీ గౌరవ వేతనాన్ని అందించిన విషయం తెలిసిందే. పశ్చిమ బెంగాల్ వ్యాప్తంగా ఉన్న ఇమామ్‌లకు ప్రభుత్వం నెలవారీ గౌరవ వేతనాన్ని అందించింది. ఈ పథకం కింద ఆర్థికంగా బలహీన వర్గాల నుంచి వచ్చిన ఇమామ్‌లు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందజేసేవారు. అలాగే, మసీదులలో భక్తులను ప్రార్థనకు పిలిచే ముఅజ్జిన్‌లకు కూడా ఇదే విధమైన ఆర్థిక సహాయ అందించారు. ఈ రెండు పథకాలకు నిధులనూ మైనారిటీ సంక్షేమ శాఖ నుంచి ఇచ్చేవారు. పంపిణీ చేశారు. ఇమామ్‌ల మాదిరిగానే హిందూ పూజారులు లేదా పురోహితుల కూడా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించింది. ఈ పథకం కింద ప్రభుత్వ రికార్డుల్లో నమోదైన పురోహితులు నెలకు రూ.2 వేల గౌరవ వేతనాన్ని అందుకున్నారు. ఇటీవల జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ఘోర పరాజయం పాలైంది. దీంతో బెంగాల్ తొలి బీజేపీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన సువేందు అధికారి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే గత టీఎంసీ సర్కార్ అమలు చేసిన మత ఆధారిత సంక్షేమ పథకాలను సువేందు అధికారి రద్దు చేశారు. ఇకపోతే బీజేపీ ప్రభుత్వం పలు ఇతర సంక్షేమ పథకాల అమలుకు సిద్ధమవుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై నిర్ణయం తీసుకుంది. క్యాబినెట్ భేటీలో ప్రధానంగా ఐదు కీలక అంశాలపై చర్చ జరిపి, ఆమోదం తెలిపారు. జూన్ 1వ తేదీ నుంచి 'అన్నపూర్ణ' పథకం అమలుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు రూ.3,000 ఆర్థిక సాయం అందిస్తారు. అలాగే, ప్రభుత్వ బస్సుల్లో మహిళలకు జూన్ 1వ తేదీ నుంచి ఉచిత ప్రయాణం కల్పిస్తారు. ఇక, ప్రభుత్వ ఉద్యోగుల కోసం 7వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇక ఆరోగ్య రంగంలో కూడా పెద్ద మార్పులు తీసుకురానున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు ప్రారంభించారు. పీఎం విశ్వకర్మ, పీఎమ్ ఫసల్ బీమా యోజన, పీఎం శ్రీస్కూల్స్ వంటి కేంద్ర పథకాలను కూడా పూర్తి స్థాయిలో అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కాగా, ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమ పథకాలను ఒక్కసారిగా రద్దు చేయబోమని సీఎం సువేందు అధికారి ఈ సమావేశంలో స్పష్టం చేసినట్లు సమాచారం.

# నక్సల్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణ

### కృషి చేసిన పోలీస్ అధికారులను సన్మానం

### వారి కృషి అసామాన్యమని మంత్రి అమిత్ షా కితాబు

**న్యూఢిల్లీ, మే 18 (ప్రభాత ఉదయం)**

దేశాన్ని పట్టి పీడిస్తున్న వామపక్ష తీవ్రవాదానికి ముగింపు పలికి, నక్సలిజం రహిత సమాజాన్ని నిర్మించడమే కేంద్ర ప్రభుత్వ సంకల్పమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఛత్తీస్‌గడ్ లోని జగదల్పూర్ లో సోమవారం నాడు తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో మావోయిస్టుల నిర్మూలనకు కృషి చేసిన పోలీస్ అధికారులను ఆయన సన్మానించారు .తెలంగాణ రాష్ట్రంలో నక్సలిజాన్ని సమూలంగా అణచివేసి, రాష్ట్రాన్ని నక్సల్స్ రహితంగా తీర్చిదిద్దడంలో ప్రతిభ కనబరిచిన తెలంగాణ పోలీస్ ఉన్నతాధికారులను సన్మానించారు. ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంను ప్రస్తావించారు. ఈ సందర్భంగా తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సివి ఆనంద్, రాష్ట్ర భద్రతా సలహాదారు,మాజీ డిజిపి బి.శివధర్ రెడ్డి, డీజీపీ ఆపరేషన్స్ (ఆక్టోపస్ / గ్రేహౌండ్స్) అనిల్ కుమార్, మల్కాజ్‌గిరి కమిషనర్ / మాజీ ఎస్ఐబీ ఐజీపీ సుమతితో పాటు ఆమె నేతృత్వంలోని ఎస్ఐబీ బృందాన్ని అమిత్ షా సత్కరించి, వారి విశేష సేవలను అభినందించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. జనవరి 2024లో ఒక అంతర్గత సమావేశంలో 31 మార్చి 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలని తాము కాలపరిమితిని నిర్దేశిరచుకున్నట్లు వెల్లడించారు.మేం ఈ నిర్ణయం తీసుకున్నప్పుడు చాలామంది ప్రైవేట్ చర్చల్లో ఇది సాధ్యం కాదంటూ సందేహాలు వ్యక్తం చేశారు. కానీ మేం స్పష్టమైన ప్రణాళికతో, పక్కా వ్యూహంతో ముందుకు సాగాం. మా దంతేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ఈ రోజు బస్తర్ ప్రాంతాన్ని నక్సల్స్ రహితంగా ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందని అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్ ఇప్పుడు నక్సలిజం మహమ్మారి నుంచి విముక్తి పొందిందని, వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా సాగిన సుదీర్ఘ పోరాటంలో ఇదొక చారిత్రాత్మక మైలురాయి అని ఆయన కొనియాడారు. 1970వ దశకం నుంచి 31 మార్చి 2026 వరకు దాదాపు మూడు తరాల పాటు దేశ ప్రజలు నక్సలిజం అనే ఒక పీడకలను చవిచూశారని అమిత్ షా ఆవేదన వ్యక్తం చేశారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర రక్తపాతం, అభివృద్ధి నిలిచిపోవడం, యువత భవిష్యత్తు అంధకారమవ్వడం వంటి పరిస్థితులు ఉండేవని గుర్తుచేశారు. నక్సలిజం నిర్మూలన పోరాటంలో దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలకు చెందిన జవాన్లు ప్రాణత్యాగం చేశారని, వారి బలిదానాల వల్లే నేడు ఈ విజయం సాధ్యమైందని హోం మంత్రి అన్నారు. క్సలిజం కేవలం ఒక ప్రాంతానికి పరిమితమైన సమస్య కాదని, తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌తో పాటు దేశవ్యాప్తంగా దీనిపై ఆందోళన ఉండేదన్నారు.క జీవిత కాలంలో సాధించలేమనుకున్న అసాధ్యమైన లక్ష్యాన్ని, భద్రతా దళాల సమన్వయం మరియు పట్టుదలతో సాకారం చేశామని అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, భద్రతా దళాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కప్పం కట్టాల్సిందే....

మొదటి పేజీ తరువాయి...

ఉన్నాయి. రసాయన పరిశ్రమల్లో ఏదోఒక సందర్భంలో నిబంధనలు అతిక్రమించడం పరిపాటే. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకునే కొందరు నూతనంగా ఎన్నికైన నాయకులు, నాయకురాలి భర్తలు పలు పరిశ్రమల నిర్వాహకులను బెదిరిస్తునట్లు సమాచారం. ఓ కొంగు చాటు నేత అయితే ఏకంగా తనకు యాభై లక్షల రూపాయలు ఇవ్వాల్సిందేనని ఓ పారిశ్రామికవేత్తకు హుకుం జారీ చేసారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. తాను ఎన్నికల్లో పోటీ చేసి లక్షల రూపాయల ఖర్చు చేసానని,తనకు కూర్చుని మాట్లాడే సమయం కూడా లేదని తనకు ఖచ్చితంగా పైసలు ఇవ్వాల్సిందేనని అతగాడు హుకుం జారీ చేసినట్లుగా గడ్డపోతారం కోడై కూస్తోంది. ఇదే తరహాలో మరికొంతమంది యువ నాయకులు కూడా పారిశ్రామిక వర్గాల నుంచి పైసలు వసూళ్ళు చేసేందుకు బెదిరింపులకు దిగినట్లు పారిశ్రామిక వాడలో బహిరంగ చర్చ నడుస్తోంది. తాము ఎన్నికల్లో చేసిన ఖర్చు,తమ భవిష్యత్తు రాజకీయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పైసలు ఇవ్వాలని లేకుంటే పైసలు ఎలా వసూలు చేయాలో తమకు తెలుసంటూ ధమ్కీలు ఇస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విషయంలో అధికార పార్టీ నేతలే కాకుండా ప్రతిపక్ష నేతలు అనే తేడాలేకుండా అందరూ ఒకే రకమయిన వ్యవహార శైలి అవలంబించడం విశేషం. అంతేకాకుండా మాదారం,ఖాజీపల్లి పరిధిలో ఉన్న కంకర క్వారీ క్రషర్ల యజమానులను కూడా కొంతమంది కొంగు చాటు నేతలు బెదిరించినట్లు స్థానిక పోలీసులకు మౌఖిక ఫిర్యాదులు అందినట్లు భోగట్టా. ఖచ్చితమైన,లిఖిత పూర్వకంగా పిర్యాదు చేస్తే తప్ప చర్యలు తీసుకోలేని పరిస్థితిలో పోలీసులు ఉండటంతో ఈ సమాచారం తెలిసి కూడా ఏమీ చేయలేక మౌనం వహించడం పోలీసుల వంతవవుతోంది. కాగా ఓవైపు ఈ పరిస్థితిని గురించి పోలీసులు లోతుగా వివరాలు సేకరించే పనిలో నిమగ్నమై ఉన్నారని కూడా తెలుస్తోంది. పోలీసులకు మౌఖిక ఫిర్యాదులు చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని తెలిసికూడా లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసేందుకు పారిశ్రామిక వర్గాలు వెనుకడుగు వేయడం సందేహాత్మక సందిగ్ధ స్థితికి నిదర్శనం. ఏదిఏమైనా బెదిరింపులకు పాల్పడుతున్న వారిని గుర్తించి, బెదిరింపులకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత పోలీసులపై ఎంత ఉందో, తమను బెదిరింపులకు గురి చేస్తూ, చిల్లర వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తులపై ఫిర్యాదులు చేయవలసిన అవసరం పారిశ్రామికవేత్తలకూ అంతే ఉంది. ఇలా జరగని పక్షంలో ఈ బెదిరింపులు, అక్రమ వసూళ్లు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయనడంలో ఎలాంటి సందేహమూ లేదు. ఈ నేపథ్యంలో ఈ పరిస్థితికి అడ్డుకట్ట వేయకపోతే ఈ బెదిరింపులు, అక్రమ వసూళ్లు మిగిలిన పారిశ్రామిక ప్రాంతాలకు వ్యాపించే ప్రమాదం లేకపోలేదు. ఈ అంశంపై ఎలాంటి ముగింపు లభిస్తుందో అందరితో పాటు మనమూ ఎదురు చూడాల్సిందే.

# ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్'కీలకం

### తక్షణం స్పందిస్తే ప్రమాదాల నివారణ సాధ్యం

### మాక్ డ్రిల్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, మే18(ప్రభాత ఉదయం)**

ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం, వీలైనంత వరకూ ఆస్తులకు నష్టం కలగకుండా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రపంచస్థాయి సాంకేతికతతో విపత్తు రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్‌లలో భాగంగా, హైదరాబాద్‌లోని నె÷-లకెస్ రోడ్ హెచ్ఎండీఏ గ్రౌండ్స్ వద్ద సోమవారం నిర్వహించిన మాక్ డ్రిల్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో విపత్తు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్న అత్యుత్తమ విధానాలకు అనుగుణంగా తెలంగాణలో విపత్తు నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొవడానికి ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని, అత్యాధునిక పరికరాలను పరిశీలించి, వాటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను, ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ మాక్ డ్రిల్ ద్వారా లభించే అనుభవాలతో అధికారులు విపత్తుల సమయంలో మరింత బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. వరదలు, అగ్నిప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వేగవంతమైన స్పందన, వివిధ శాఖల మధ్య సమన్వయం, ముందస్తు సన్నద్ధత ఎంతో కీలకమని ఆయన అన్నారు. ÷-రకృతి విపత్తులు సంభవించినప్పుడు మొదటి గంట ఎంతో కీలకమైనదని, దానిని 'గో÷-డలెన్ అవర్'గా పరిగణించాలని పేర్కొన్నారు. ఆ సమయంలో సిబ్బంది అంతా పూర్తి సమన్వయంతో పనిచేస్తూ, అందుబాటులో ఉన్న అత్యాధునిక ఎక్విప్‌మెంట్‌ను సరిగ్గా వినియోగించి ప్రజలకు తక్షణ సేవలు అందించాలన్నారు. అగ్నిప్రమాదాలు, వరదల సమయంలో అన్ని వ్యవస్థలు సకాలంలో స్పందించి ఆస్తి, ప్రాణ నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ (జి445) నూతన కార్యవర్గాన్ని సన్మానించిన







విద్యుత్ ఉద్యోగ సంఘం కార్యవర్గ ప్రతినిధులను సన్మానిస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు

### బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**కొత్తకోట, మే18(ప్రభాత ఉదయం)**

భారతీయ మజ్దూర్ సంగ్ అనుబంధం యూనియన్ తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ (జి44) ప్రెసిడెంట్ గా పి రవి కాంత్ రెడ్డి , స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎద్దుల సత్యం ,స్టేట్ అడిషనల్ సెక్రెటరీగా పి వరదరాజు లు ఎన్నికైన సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏటిఆర్ కన్వెన్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ ,మాజీ జెడ్పిటిసి పొగాకు విశ్వేశ్వర్ ,ఏటిఐ చైర్మన్ గంగులయ్య , అధికార ప్రతినిధి గాడీల ప్రశాంత్,కొత్తకోట మున్సిపల్ కౌన్సిలర్లు అయ్యన్న ,ముంత మంజుల రామకృష్ణ యాదవ్,ఎరుకలు తిరుపతయ్య, మండల సర్పంచ్ సంఘం మాజీ ప్రెసిడెంట్ అకుల శ్రీనివాసులు,మాజీ కౌన్సిలర్లు చింతలపల్లి సంధ్యా రవీందర్ రెడ్డి,మన్యం యాదవ్,రాములు యాదవ్, బీచ్పల్లి రాములు యాదవ్,మాజీ కో ఆప్షన్ వహీద్,మాజీ డైరెక్టర్ మద్దిగట్ల బాలకృష్ణారెడ్డి ముంతా తిమ్మన్న యాదవ్, మండల్ బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ నెహ్రూ, ప్రేమదానం,గంగారపు మెగారెడ్డి,కొమ్ము రవికుమార్,అస్కని శ్రీనివాసులు మాజీ వార్డు మెంబర్ వెంకటేష్, రజియాద్దీన్,శాంతిరాజు, రామకృష్ణాపురం యుగంధర్ రెడ్డి,వడ్డే వెంకటేష్,డాక్టర్ సాజిద్ అలీ,ఆశన్న యాదవ్,షకీల్,ఈశ్వర్ జమ్మన్న,సురేందర్ రెడ్డి నాగబాబు,కుమ్మరి సత్యన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈనాటి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా మేకల దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు

టీ యూ డబ్ల్యూ జె రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మేకల దామోదర్ రెడ్డి చేత కేక్ కట్ చేయించి తినిపిస్తున్న సహచర పాత్రికేయులు

**బుద్వేల్, మే 18 (ప్రభాత ఉదయం)**

సీనియర్ పాత్రికేయులు, టీ యూ డబ్ల్యూ జె రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు, ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ మేకల దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం రాత్రి కిస్మత్ పూర్ లో ఘనంగా జరిగాయి. సహచర పాత్రికేయులు, ఆత్మీయ మిత్రుల ఆధ్వర్యంలో జన్మ దిన వేడుకలు జరిగాయి. మేకల దామోదర్ రెడ్డి ఆయురారోగ్యాలతో, ఐస్టశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో విలసిల్లాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామన్నారు. మేకల దామోదర్ రెడ్డి ని కలిసి సన్మానించిన వారిలో పాత్రికేయులు అప్పారెడ్డి గూడెం భీమయ్య, పి సూర్య నారాయణ, మెక్కొండ ప్రేమ్ రాజ్, కోట్ల చంద్రకాంత్, బుడిగెల బాబు రావు, వర్కాల చందు, గద్దె యాదగిరి తదితరులు ఉన్నారు.







# జిల్లా ఎన్టీఆర్ సేవ సమితిలో రక్తదాన శిభిరం

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 18(ప్రభాత ఉదయం):**

ప్రముఖ నటుడు నందమూరి తారక రామారావు (జూనియర్ ఎన్టీఆర్) 43వ పుట్టినరోజు సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా ఎన్టీఆర్ సేవ సమితి ఆధ్వర్యంలో సోమవారం గద్వాలలోని అనంత ఫంక్షన్ హాల్ లోరక్తదాన శిభిరాన్ని నిర్వహింరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బండ్ల సాయి సాకేత్ రెడ్డి, ఉమ్మడి జిల్లా పీఏసియస్ డైరెక్టర్ సుభాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 118 యూనిట్ల రక్తం సేకరించడమైనది, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, జోగులాంబ గద్వాల జిల్లా ఎన్టీఆర్ సేవాసమితి ఆధ్వర్యంలో మరెన్నో సేవలు నిర్వహిస్తామని జిల్లా అధ్యక్షుడు చిరు ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హాస్పిటల్ సూపరిండెంట్ ఝాన్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వినీమ తేజ శ్రీ నర్సింగ్ ఆఫీసర్ రేణుక, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.



మహిళా కమిషన్ సభ్యురాలు సదాలక్ష్మి ని సన్మానిస్తున్న మంత్రి సీతక్క



మంత్రి సీతక్కకు పుష్పగుచ్ఛం అందచేస్తున్న సదాలక్ష్మి

# మంత్రి సీతక్కను కలిసిన మహిళా కమీషన్ చైర్మన్, సభ్యులు

**రాజేంద్రనగర్, మే 18 (ప్రభాత ఉదయం) :**

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి (ధనసరి అనసూయ) సీతక్కను సోమవారం తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ గద్వాల విజయలక్ష్మి తో పాటు సభ్యురాలు అబ్దేశి సదాలక్ష్మి, మిగతా సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకొని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మహిళా కమిషన్ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..రాష్ట్రంలో మహిళల రక్షణ, సాధికారత కోసం సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొత్త కార్యవర్గం మహిళలకు, ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.

## సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డిల సమక్షంలో

# బీఆర్ఎస్‌లో చేరిన యువకులు




**ప్రజల సంక్షేమం బీఆర్ఎస్ పార్టీ ధ్యేయం..**

**బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న పలు పార్టీల నాయకులు**

**ఖండువా కప్పి ఆహ్వానించిన మాజీ మంత్రి సబితారెడ్డి,కార్తీక్ రెడ్డి,లు**

**బుద్వేల్,మే18(ప్రభాత ఉదయం):**

ప్రజలు బీఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం వ్యక్తమైందని,మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు,మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డిల నేతృత్వంలో నియోజకవర్గంలో భారీగా చేరికలు జరిగాయని వివరించారు. వివిధ రాజకీయ పార్టీల విధానాలపై విరక్తి చెంది,ఆయా పార్టీలకు చెందిన పలువురు ముఖ్య నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అందులో భాగంగా కొంపల్లి జగదీష్ కృషితో రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరినవారికి మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి,పట్లోళ్ల కార్తీక్ రెడ్డిలు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ..మాజీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన అద్భుతమైన అభివృద్ధి,సంక్షేమ పథకాలు,నియోజకవర్గ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి నిరంతర శ్రమను చూసే నేడు ఇతర పార్టీల నుంచి పెద్ద ఎత్తున నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఇతర పార్టీలలో కార్యకర్తలకు,ప్రజా సమస్యలకు విలువ లేకపోవడంతో,అక్కడి విధానాలపై విసిగిపోయి ప్రత్యామ్నాయంగా మన పార్టీని ఎంచుకున్నారన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత యువతరంపై ఉందన్నారు. దేశ జీడీపీలో నంబర్ స్థానంలో నిలిచిన రాష్ట్రం, కాంగ్రెస్ అవినీతి పాలనలో అధమ స్థానానికి పడిపోయిందని పేర్కొన్నారు. పార్టీని నమ్మి వచ్చిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ పార్టీని కాటేదాన్ డివిజన్ లో మరింత బలోపేతం చేయాలని సూచించారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో నీతి నిజాయితీ గల నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. కాటేదాన్ డివిజన్ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమన్నారు. పార్టీ నమ్మి వచ్చిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని,రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా,సబితమ్మ మార్గదర్శకత్వంలో,కార్తీక్ రెడ్డి నాయకత్వంలో కాటేదాన్ డివిజన్‌ను అభివృద్ధి పథంలో ముమ్ముందుకు తీసుకెళ్తామని వెంకటేష్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ పరిధిలోని ముఖ్య నాయకులు రాము యాదవ్,కొంపల్లి జగదీష్,మైసి రెడ్డి,సంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,అనిల్,సంతోష్,చిన్న ప్రదీప్,అశోక్ కుమార్,కార్తీక్ ముదిరాజ్,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర కురుమ యువత ఉపాధ్యక్షుడిగా ఎన్.రమేష్

**బుద్వేల్,మే18(ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఎన్నికల్లో ప్యానల్-2 తరపున తెలంగాణ రాష్ట్ర కురుమ యువత ఉపాధ్యక్షుడిగా ఎన్.రమేష్ కురుమను నియమితులు కావడం సంతోషంగా ఉందని హెచ్‌పీకేఎస్ జంట నగరాల అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు. ఈ మేరకు ఎన్.రమేష్ ను ఎస్.వెంకటేష్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సంఘం బలోపేతం,కురుమ సమాజ అభివృద్ధి దృష్ట్యా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. నూతనంగా నియమితులైన నాయకులకు సభ్యులు అభినందనలు తెలిపారు. దాదాపుగా బాబుల్ రెడ్డినగర్ లో 40 సంవత్సరాలకు పైగా ఉమ్మడి పాలమూరు జిల్లా కురుమలు నివసిస్తున్న తెలంగాణ రాష్ట్ర సంఘం నాయకులు గుర్తించకపోవడం చాలాబాధాకరమని,ఇప్పుడు మమ్మల్ని తెలంగాణ రాష్ట్ర సంఘం ప్యానెల్ 2 మమల్ని గుర్తించి యువకులకు సంఘంలో ప్రత్యేక గుర్తింపునీ ఇచి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నందేపల్లి రమేష్,అలాగే జంటనగరాల ఉపాధ్యక్షులుగా పూజారి ప్రవీణ్ సన్నీలకు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కురుమ కులంపై శ్రద్ధ చూపుతున్న దొడ్డి శ్రీనాథ్ కు రాబోయే రోజుల్లో యావత్ తెలంగాణ కురుమ కులస్తులు తన వెన్నంటి ఉండేలా కార్యక్రమాలు నిర్వహిస్తునందుకు యావత్ తెలంగాణ కురుమలు శ్రీనాథ్ కు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.అశోక్ కుమార్,అడికే సంతోష్,శేఖర్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా.. డీసీఎం పట్టివేత

**ప్రమాదవశాత్తు ఓ పశువు మృతి**

**12 పశువులను సంరక్షణ కేంద్రానికి తరలించిన పోలీసులు**

**బుద్వేల్, మే 18 (ప్రభాత ఉదయం) :**

పశువులను అక్రమంగా తరలిస్తున్న డీసీఎం వాహనం నుండి పశువు ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కొడంగల్ మండలం హస్నాబాద్ నుండి నగరంలోని శాస్త్రి పురానికి సుల్తాన్ అల్లావుద్దీన్ అక్రమంగా పశువులను తరలిస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో డీసీఎం కిస్మత్ పూర్ బ్రిడ్జి వద్దకు రాగానే ఓ పశువు ప్రమాదవశాత్తు గొంతు కు తాడుతో సహా కింద పడిపోయింది. అది గమనించకుండా డీసీఎం డ్రైవర్ నవీన్ కుమార్ అలానే డీసీఎంను డ్రైవ్ చేశాడు. దింతో పశువు అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పశువులను కాటేదాన్ లోని సంరక్షణ కేంద్రానికి తరలించారు. నిందితులపై జంతు హింస నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

# ప్రజావాణికి మూడు ఫిర్యాదులు

## డీ ఎం సీ మల్లయ్య

**రాజేంద్రనగర్ , మే 18 (ప్రభాత ఉదయం)**




అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్య అధికారులకు సూచించారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మూడు ఫిర్యాదులు అందాయని అందులో రెండు టౌన్ ప్లానింగ్ విభాగానికి, ఒకటి వెటర్నరీ విభాగానికి వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మల్లయ్య మాట్లాడుతూ..ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు.


# ఈ-గవర్నేన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు

**అమిళనాడు అనుసరిస్తున్న విధానం అనుసరణీయం**

**రాష్ట్రాలకు కేంద్ర కేబినేట్ కార్యదర్శి సోమనాథన్ సూచన**

హైదరాబాద్,మే18(ఆర్ఎన్ఎ): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింపుల్ ఈ-గవర్నేన్స్ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వ కేబినెట్ సెక్రెటరీ డాక్టర్ టివి సోమనాథన్ ఆయా రాష్ట్రాల చీఫ్ సెక్రెటరీలను ఆదేశించారు. సోమవారం కేంద్ర కేబినెట్ సెక్రెటరీ తమిళనాడు ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ-గవర్నెన్స్ విధానాన్ని ఇతర రాష్ట్రాలు కూడా ఆయా రాష్ట్రాల్లో ఉన్న నిబంధనల మేరకు ప్రజలకు సరళతరమైన,మెరుగైన ప్రభుత్వ సేవలను అందించేందుకు ప్రయత్నించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ-గవర్నెన్స్ విధానాన్ని వివరించారు. ప్రజలకు పాదర్శకంగా సులభతరమైన పౌర సేవలను అందిస్తున్నామని, ఎప్పటికప్పుడు వివిధ విభాగాల వారీగా ఆన్ లైన్ లో డ్యాష్ బోర్డుల ద్వారా తెలియజేస్తున్నామన్నారు. మున్సిపల్, ఇండస్ట్రీస్, ఎడ్యుకేషన్, ఎనర్జీ, రెవెన్యూ తదితర శాఖల్లో ఈ-గవర్నెన్స్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. కేబినెట్ సెక్రెటరీ సిఎస్ కె.రామకృష్ణారావును ఈ-గవర్నెన్స్ విధానంపై అభినందించారు.

# జిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలి





**అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు చేరాలి.**

**అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలి.**

**బ్యాంకర్లు రుణ లక్ష్యాలను చేరుకోవాలి.**

**దిశ సమావేశంలో ఎంపీ మల్లు రవి.**

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 18(ప్రభాత ఉదయం):**

సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ చేరేలా జిల్లా అభివృద్ధికి సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు మల్లు రవి అన్నారు.జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ దిశ సమావేశాన్ని సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, పలువురు ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో ఎంపీ మల్లురవి వివిధ శాఖల అధికారులు ఇచ్చిన గణాంకాల నివేదిక ప్రకారం వారి పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో అమలు చేయకపోతే ప్రయోజనం ఉండదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరాలని, అధికారులు పారదర్శకంగా పనిచేయాలని సూచించారు. ఆయా బ్యాంకులకు నిర్దేశించిన వ్యవసాయ, అనుబంధ రంగాలు, ఇతర రుణ లక్ష్యాలను వంద శాతం చేరుకోవాలని ఆదేశించారు. పీఎం సురక్ష బీమా యోజన, పీఎం ఈజీపి, తదితర పథకాలకు పెద్ద ఎత్తున ప్రచారం కల్పించి ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. వివిధ సంక్షేమ వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న సీట్లను అర్హులైన విద్యార్థులతో భర్తీ చేయాలన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఏటా నిర్దేశించిన లక్ష్యం మేరకు నాటిన మొక్కల్లో ఎన్ని మొక్కలు బతికాయో నివేదికను ఇవ్వాలని ఆదేశించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నందున గద్వాల బ్రాండ్ ను కాపాడేందుకు మార్కెటింగ్ అవకాశాలను పెంచాలన్నారు. వివిధ క్లస్టర్ల ద్వారా చేనేత కార్మికులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఆయా శాఖల్లో అభివృద్ధి పనులకు మంజూరైన నిధులు సద్వినియోగం అయ్యేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా ఎంపీ పిలుపునిచ్చారు. సమావేశానికి గైర్హాజరైన పలువురు అధికారులకు షోకాజ్ నోటీసులు జారీచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అలంపూర్ శాసనసభ్యులు విజేయుడు, గద్వాల, వడ్డేపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్స్ జయలక్ష్మి, మంజుల, అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఆర్డిఓ ముషాహిదా బేగం, దిశ కమిటీ సభ్యులు రాజు, గిరిబాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.



### పర్యాటక కేంద్రంగా

# ముత్తంగి ఎంక చెరువు

**ఏడు కోట్ల 60 లక్షల రూపాయలతో చెరువు సుందరీకరణ**

**పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

**అతి త్వరలో ప్రారంభోత్సవం**

**పటాన్ చెరు,మే 17( ప్రభాత ఉదయం):**

ముత్తంగి డివిజన్ పరిధిలోని ఎంక చెరువును 7 కోట్ల 60 లక్షల రూపాయలతో సుందరీకరణ చేస్తున్నామని,అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం హెచ్ఎండిఏ అధికారులు, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి చెరువు సుందరీకరణ పనులను పరిశీలించారు. స్వయంగా చెరువు కట్టపై ద్విచక్ర వాహనంపై తిరుగుతూ పనుల పురోగతిని తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు 60 ఎకరాల విస్తీర్ణంలో గల ఎంక చెరువును పర్యటకంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంతో హెచ్ఎండిఎ ద్వారా 7 కోట్ల 60 లక్షల రూపాయలు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా కట్ట అభివృద్ధితోపాటు బతుకమ్మ ఘాట్, లైటింగ్, వాకింగ్ ట్రాక్, హైమాస్ట్ లైటింగ్, గార్డెనింగ్, తదితర పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెరువులో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 80 శాతం పనులు పూర్తయ్యాయని.. మరో రెండు నెలల్ల పనులు పూర్తిచేసి,ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని హామీ ఇచ్చారు. ఇస్నాపూర్ ప్రజలు సైతం చెరువు కట్ట పైకి సులభంగా చేరుకునేందుకు కనెక్టింగ్ బ్రిడ్జి నిర్మించనున్నట్లు తెలిపారు. ముత్తంగితోపాటు ఇస్నాపూర్, పాశమైలారం, చిట్కుల్, లకడారం గ్రామాల ప్రజలకు ఆహ్లాదకరమైన చెరువు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పటాన్చెరులోని సాకి చెరువు, తిమ్మక్క చెరువు, దోషం చెరువులను సైతం పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ డిఈ రామారావు, మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, కుమార్ గౌడ్, ప్రభాకర్, కిట్టు, శ్రీనివాస్ రెడ్డి, మేరాజ్ ఖాన్, రామకృష్ణ, అబేద్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పటాన్ చెరుకు మంత్రుల రాక

**పటాన్ చెరు, మే 17 (ప్రభాత ఉదయం):**

పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేందుకు రాష్ట్ర మంత్రుల పర్యటనలు ఖరారయ్యాయి. జిల్లా ఇంఛార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహలు నియోజకవర్గ వ్యాప్తంగా 83 కోట్ల రూపాయలు వెచ్చించి భానూరు గ్రామం, ఇస్నాపూర్, ఇంద్రేశం, జిన్నారం, గుమ్మడిదల మున్సిపల్ పరిధిలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు.



### అర్హులైన ప్రతి పేదవాడికి

# గృహ వసతి కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వం:

### లక్ష్యం ఎమ్మెల్యే జిఎంఆర్

**కొత్తకోట, మే 18(ప్రభాత ఉదయం)**



అర్హులైన ప్రతి పేదవాడికి గృహ వసతి కల్పించటమే ప్రభుత్వ లక్ష్యమని దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జిఎంఆర్ తెలిపారు. సోమవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు (కొత్త బట్టలు) నూతన వస్త్రాలను దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు.అనంతరం పలు వివాహ శుభకార్యాలలో పాల్గొని, నూతన వధూవరులను ఎమ్మెల్యే జియంఆర్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




# అన్నదాతలు సాగులో యూరియా వినియోగాన్ని తగ్గించాలి: శాస్త్రవేత్తలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 18(ప్రభాత ఉదయం):**

రైతులు పంటల సాగులో యూరియా వినియోగాన్ని తగ్గించాలని, దానికి ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడాలని పాలెంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ కె. సదయ్యా, జి. మాధురి సూచించారు. కేటిదొడ్డి మండలం పాతపాలెం రైతువేదికలో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగింట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రైతులకు 6 ప్రాధాన్యత అంశాలపై అవగాహన కల్పించారు. వీటిలో ముఖ్యంగా యూరియా వినియోగం తగ్గించడం, పంటల వైవిధ్యేకరణ, రసాయన మందుల వినియోగం తగ్గించడం, మేలైన నీటి వినియోగ పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శారద,మండల వ్యవసాయ అధికారి రాజవర్ధన్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి , రైతులు పాల్గొన్నారు



సీఎంసీ కార్యాలయం అడిషనల్ కమిషనర్ వినతిపత్రం అందిస్తున్న అంజనేయులు సాగర్...


# వర్షాకాలానికి ముందే 'అంజయ్య నగర్' స్మశాన వాటిక పనులు పూర్తి చేయాలి

**అడిషనల్ కమిషనర్‌కు వినతిపత్రం అంర్ధుదజేసిన డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్**

**సానుకూలంగా స్పందించిన అడిషనల్ కమిషనర్ గీతా రాధిక**

**శేరిలింగంపల్లి : మే 18,(ప్రభాత ఉదయం)**

అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ స్మశాన వాటిక పునరుద్ధరణ పనులను అత్యవసరంగా చేపట్టాలని డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ కోరారు. సిఎంసి కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో సిఎంసి అడిషనల్ కమిషనర్ గీతా రాధిక ని కలిసి ఈ మేరకు ఒక వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు సాగర్ మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు అంత్యక్రియలు, కర్మకాండలు నిర్వహించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండాలంటే తక్షణమే టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలని అధికారులను కోరారు.ఈ సమస్యపై అడిషనల్ కమిషనర్ గీతా రాధిక సానుకూలంగా స్పందించారు. టెండర్ ప్రక్రియను వేగవంతం చేసి, స్మశాన వాటిక అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంజయ్య నగర్ కాలనీ అధ్యక్షులు నరసింహా సాగర్, జి. రవి సాగర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ముస్సిపల్ నూతన భవన పనులు వేగవంతంగా చేపట్టండి :ఎమ్మెల్యే జిఎంఆర్

**కొత్తకోట మున్సిపాలిటీ నూతన భవన డిజైన్ను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్**

**కొత్తకోట, మే 18(ప్రభాత ఉదయం)**

కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో నూతన మున్సిపల్ భవన నిర్మాణం కు సంబంధించి డిజైన్ లు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు.అనంతరం కొత్తకోట మండల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో వరి కొనుగోలులకు సంబంధించి, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, గుత్తేదారులతో మాట్లాడి, లారీలను సకాలంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని అధికారులను ఎమ్మెల్యే జియంఆర్ సూచించారు.



# గద్వాల గడ్డపై సరితమ్మకు ఘన స్వాగతం

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 18(ప్రభాత ఉదయం)**

**తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించి,తొలిసారి తన సొంత నియోజకవర్గం గద్వాలకు విచ్చేసిన సందర్భంగా జమ్మిచేడు జమ్ములమ్మ దగ్గర సరిత తిరుపతయ్య ముఖ్య అతిధులు ఎంపి మల్లు రవిలి ధరూర్ రవి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు..పట్టణ,ఆయా మండలాల గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు చైర్‌పర్సన్ సరితమ్మ ని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.**

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608